
# హత్య డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుంది: నటుడు రవివర్మ



'మధ' అంటూ సైకలాజికల్ థ్రిల్లర్‌తో అందరినీ మెప్పించిన శ్రీ విద్య బసవ 'హత్య' అనే మరో థ్రిల్లర్ చిత్రంతో ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం జనవరి 24న రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాను మహాకాళ్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామచంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. గురువారం ఈ మూవీ టీజర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ప్రముఖ నటుడు రవివర్మ టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ.. "నా తొలి చిత్రం మధ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లిన మీడియాకు, ఆదరించిన అందరికీ ధన్యవాదాలు. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు నేను హత్య సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. థ్రిల్లర్ జోనర్‌లోనే రెండో సినిమా కూడా చేస్తున్నాను. ఇది అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ గ్రిప్పింగ్‌గా, సీట్ ఎడ్జ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీగా అలరించేలా తెరకెక్కించాను. ఈ ప్రయాణంలో నాకెంతో సపోర్ట్ చేసిన నటీనటులు ధన్య బాలకృష్ణ, రవివర్మ, పూజా రామచంద్రన్ సహా అందరికీ థాంక్స్. నరేష్ అద్భుతమైన బీజీఎంను అందించాడు. అభిరాజ్ విజువల్స్ చక్కగా కుదిరాయి. అనిల్ ఎడిటింగ్ సినిమాను మరింత క్యూరియస్‌గా మార్చింది. హత్య స్క్రిప్ట్ తయారు చేసేటప్పుడు రవిని దృష్టిలో పెట్టుకుని రాసుకున్నాను. ఆయన చాలా కొత్తగా కనిపిస్తారు. నెక్స్ట్ లెవల్ యూనిక్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. పూజా రామచంద్రన్ నటనతో క్యారెక్టర్‌ని మరో రేంజ్‌కు తీసుకెళ్లింది. ధన్య బాలకృష్ణ కూడా ఎంతో సపోర్ట్ చేసింది. సినిమాను బాగా తీయటానికి ఏం చేయాలని అని ఆలోచించి చేసే టీమ్‌తో పని చేయటం ఎంతో ప్లస్ అయ్యింది. మా నిర్మాత ప్రశాంత్‌గారికి థాంక్స్. ప్రేక్షకులు సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు రవివర్మ మాట్లాడుతూ "నటుడిగా ముందు నుంచి వైవిధ్యమైన సినిమాలు చేయటానికే ప్రాధాన్యమిస్తూ వచ్చాను. అందుకనే ప్రేక్షకుల ఆదరణ ఇప్పటి వరకు దక్కుతుంది. మధ సినిమా టీజర్ చూడగానే నేను శ్రీవిద్యకు కాల్ చేశాను. నేను కూడా సినిమాలో భాగం అవుతానని అన్నాను. చాలా చిన్న పాత్ర ఉందని చెప్పింది. నాకు నేనుగా వెళ్లి ఆ సినిమాలో యాక్ట్ చేశాను. అప్పుడు ఆమెతో ప్రారంభమైన ఆ జర్నీ ఇప్పుడు ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించేలా చేసింది. రొటీన్‌కు భిన్నమైన రోల్‌ను శ్రీవిద్య నన్ను లుక్ టెస్ట్ చేసి ఎంపిక చేసింది. ఇది నాకొక ఛాలెంజింగ్ రోల్. అభిరాజ్ బ్యూటీఫుల్ సినిమాటోగ్రాఫర్. అలాగే నరేష్ బీజీఎం, అనీల్ ఎడిటింగ్ సినిమాను మరో ఎత్తుకు తీసుకెళ్లాయి. శ్రీవిద్య కొత్త టైప్ ఆఫ్ మేకింగ్‌కి తెర తీసింది. తను జగమొండి. కావాల్సిన ఔట్‌పుట్ ఇవ్వకపోతే తను వదలదు. హత్య సినిమా జర్నీని ఎంతో ఎంజాయ్ చేశాను. సినిమా అందరినీ ఎంగేజ్ చేసే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుంది" అన్నారు.

పూజా రామచంద్రన్ మాట్లాడుతూ.. "నాకు కొడుకు పుట్టిన తర్వాత నటించిన తొలి సినిమా ఇది. చాలా మంది సినిమాలు ఆఫర్ చేసిన నో చెబుతూ వచ్చాను. చాలా కాలం తర్వాత హత్య వంటి డిఫరెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. రవివర్మ అద్భుతమైన నటుడు. శ్రీవిద్య ఎక్స్‌లెంట్ డైరెక్టర్. తను ఇండస్ట్రీలో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నాను. అభిరాజ్ ప్రతీ ఫ్రేమ్‌ను బ్యూటీఫుల్‌గా క్యాప్చర్ చేశారు. నరేష్ తన మ్యూజిక్‌తో సినిమాను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లారు.'' అన్నారు.



# #BSS12కు టైటిల్ ఖరారు

యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అకల్ట్ థ్రిల్లర్ #BSS12, డెబ్యుటెంట్ డైరెక్టర్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌లతో చాలా క్యురియాసిటీ క్రియేట్ చేశాయి. సంయుక్త ఫీమేల్ లీడ్ గా నటిస్తున్న ఈ హై-బడ్జెట్ మూవీ కథ శతాబ్దాల నాటి దశావతార ఆలయం చుట్టూ వుంటుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌తో వచ్చిన మేకర్స్ బ్రెత్ టేకింగ్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను లాంచ్ చేశారు.

గ్లింప్స్ లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ లో పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు, అతని మాచో అవతార్ అదిరిపోయింది. అతని స్క్రీన్ ప్రెజెన్స్ కట్టిపడేసింది. విజువల్స్ అద్భుతంగాఉన్నాయి. ప్రతి క్షణం ఇంటెన్స్ ని పెంచే శివేంద్ర కెమెరావర్క్ బ్రిలియంట్‌గా వుంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన పవర్ ఫుల్ బ్యాక్‌డ్రాప్ స్కోర్‌తో ఆధ్యాత్మిక వాతావరణం ఎలివేట్ చేసింది, రామ కృష్ణ కీర్తనలు ట్రాన్స్ లాంటి అనుభూతిని ఇచ్చాయి.

విష్ణు అవతారాలు, నామాలు బ్యాక్ డ్రాప్ లో డైరెక్టర్ లుధీర్ బైరెడ్డి డైరెక్షన్, విజన్ కట్టిపడేసింది. మూన్‌షైన్ పిక్చర్స్ అత్యద్భుతమైన CG వర్క్, అత్యున్నత స్థాయి నిర్మాణం సినిమాను ఎలివేట్ చేశాయి. ఎడిటర్ కార్తీక శ్రీనివాస్ R, ఆర్ట్ డైరెక్టర్ శ్రీనాగేంద్ర తంగాల నైపుణ్యం ప్రతి ఫ్రేమ్‌లో కనిపించింది.

ప్రస్తుతానికి,35% షూటింగ్ పూర్తయింది. గూస్‌బంప్‌లను అందించిన గ్లింప్స్ ఈ హై-బడ్జెట్ పాన్-ఇండియా చిత్రం నుంచి రాబోయే కంటెంట్ కోసం ఎదురుచూసేలా చేసింది. ఈ చిత్రానికి హైందవ టైటిల్ గ్లింప్స్ చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.

# గాంధీ తాత చెట్టు

## ట్రైలర్ విడుదల చేసిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు



ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. జనవరి 24న చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్, ప్రిన్స్ మహేష్‌బాబు తన సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ''గాంధీ తాత చెట్టు ట్రైలర్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. అందరి మనసులను హత్తుకునే సినిమాలా ఇది అనిపిస్తుంది. సుకృతికి ఈ సినిమా టీమ్ అందరికినా అభినందనలు అంటూ ప్రిన్స్ మహేష్‌బాబు తన ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు.

ట్రైలర్ చూస్తుంటే గాంధీ పేరు పెట్టుకున్న ఓ అమ్మాయి.. ఆయన బాటను, సిద్ధాంతాలను అనుసరిస్తూ, తన తాతకు ఇష్టమైన చెట్టును, తన ఊరును ఎలా రక్షించుకుంది అనే కథాంశంతో సినిమా తెరకెక్కినట్లుగా తెలుస్తుంది. గాంధీగా సుకుమార్, కుమార్తె సుకృతి వేణి ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంది'' అనిపిస్తుంది. ఈ సందర్భంగా ట్రైలర్ విడుదల చేసిన సూపర్‌స్టార్ మహేష్‌బాబుకు నిర్మాతలు, దర్శకురాలు, చిత్ర సమర్పకురాలు తబితా సుకుమార్ తమ కృతజ్ఞతలు తెలియజేస్తారు.

ఈ సందర్భంగా దర్శకురాలు పద్మావతి మల్లాది మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడా చూసిన ద్వేషాలు, అసూయ.. ఇలా ఓ నెగెటివ్ వైబ్రేషన్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం.. గొడవలు ఇలా ఎన్నో ఘర్షణలు కనిపిస్తున్నాయి. ఇక సాధారణంగా మనకు అహింస అనగానే మనకు మన జాతిపిత మహాత్మగాంధీ గుర్తొస్తారు. ఇలాంటి తరుణంలో గాంధీ గారి సిద్ధాంతాలు అభిమానిస్తూ, ఆయన బాటను అనుసరించే ఓ పదమూడేళ్ల అమ్మాయి తను పుట్టిన ఊరిని కాపాడుకోవడం కోసం ఏం చేసింది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చూపించాల్సిన సినిమా. అందరి హృదయాలను హత్తుకునే భావోద్వేగాలు ఈ చిత్రంలో ఉంటాయి. చిత్రం చూసిన ప్రతి ఒక్కరూ ఓ అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతారు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఈ నెల 24న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం' అన్నారు. సుకృతి వేణి, ఆనంద్ చక్రపాణి, రఘురామ్, భాను ప్రకాష్, నేహాల్ ఆనంద్ కుంకుమ, రాగ్ మయూర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రీ, సినిమాటోగ్రఫీ: శ్రీజిత్ చెర్వుపల్లి, విశ్వ దేవబత్తుల, ఎడిటింగ్: హరిశంకర్ టీఎన్, పాటలు: సుద్దాల అశోక్ తేజ, కాసర్ల శ్యామ్, విశ్వ, ప్రొడక్షన్ డిజైన్ వి.నాని పాండు, కో పొడ్యూసర్: అశోక్ బండ్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: అభినయ్ చిలుకమర్రి, రచనదర్శకత్వం : పద్మావతి మల్లాది

# టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్

## గ్లింప్స్ ట్రీట్

కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్నాడు రాకింగ్ స్టార్ యష్. యష్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, సినీ ప్రేక్షకులకు ఆయన లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' నుంచి 'బర్త్ డే పీక్' అంటూ గ్లింప్స్ రూపంలో ట్రీట్‌ను విడుదల చేశారు. ఈ వీడియోను గమనిస్తే యష్ స్టైలిష్ లుక్‌తో కనిపిస్తున్నారు. రొటీన్‌కు భిన్నంగా బోల్డ్ కంటెంట్‌తో సినిమా కథను వెండితెరపై ఆవిష్కరించే విధానంలో హద్దులను చెరిపేసేలా బర్త్ డే పీక్ ఉంది.

యష్ గడ్డంతో పెడోరా, సూట్ డ్రెస్ వేసుకుని సిగార్ కాలుస్తూ స్టైలిష్‌గా కనిపిస్తూ క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వటాన్ని, క్లబ్‌లోని ప్రతీ ఒక్కరి దృష్టిని యష్ ఆకర్షించటాన్ని గమనించవచ్చు. బోల్డ్‌గా, రెచ్చగొట్టే మూమెంట్స్ తో నిండిన ఈ గ్లింప్స్ ప్రేక్షకులను మత్తుతో కూడిన ఆకర్షణీయమైన, హద్దులు దాటిన ప్రపంచంలోకి ఆహ్వానిస్తుంది. టాక్సిక్ సినిమా గురించి, రాకింగ్ స్టార్ యష్ గురించి డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ.. "టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సినిమా రొటీన్‌కు భిన్నంగా తెరకెక్కించిన సినిమా. యష్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన బర్త్ డే పీక్‌ను విడుదల చేశాం. యష్ సినిమా ప్రపంచంలో డిఫరెంట్ స్టైల్ కలిగిన వ్యక్తి. తను సినిమాల్లో చూపించబోయే కొత్తదనం గురించి బయటకు చెప్పరు. కానీ వాటిని చూసినప్పుడు అసాధారణంగా అనిపిస్తాయి. అతనితో కలిసి ఈ సినిమా కోసం రైటర్‌గా పని చేశాను, అలాగే ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. రెండు భిన్నమైన ఆలోచనలున్న వ్యక్తులు కలిసినప్పుడు ఎవరూ రాజీ పడరు. భాష, సంస్కృతి పరమైన అడ్డంకులు ఏవీ ఎదురు కావు. ఓ కొత్త మార్పును మనం గమనించవచ్చు. అదే ఇక్కడ జరిగింది. ఇది కేవలం వెండితెరపై చూసి ఎంజాయ్ చేసే సినిమా మాత్రమే కాదు, ఓ వైవిధ్యమైన అనుభవాన్ని పొందుతారు. యష్‌తో చేస్తోన్న ఈ ప్రయాణంలో సినీ ఫీల్డ్‌లో ఈ ప్రయాణం గొప్పదనాన్ని తను నాకు తెలియజెప్పాడు. ఆయన అభిమానులను దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేసే నటుడు మాత్రమే కాదు, సినిమాపై అమితాసక్తి, సృజనాత్మకత ఉన్న వ్యక్తి. అలాంటి మా మాన్‌స్టర్ మైండ్‌కి పుట్టినోజు శుభాకాంక్షలు" అన్నారు.



# ఆడపిల్లను కాపాడుకుందాం : మంత్రి సీతక్క



నిన్ను నన్ను కన్న ఆడదిరా సాంగ్ లాంచ్ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా మంత్రి సీతక్క హీరో, కమేడియన్ ఆలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ.. క్యాన్సర్ కంటే దారుణంగా వ్యాపిస్తుంది ఈ రేప్ అనే వ్యాధి. నాకు ఈ పాట వినగానే యమలీల సినిమాలో పాట గుర్తొచ్చింది. దర్శకుడు రమణా రెడ్డి ఇక్కడ నుండి అమెరికా వెళ్లి మన దేశానికి ఏమైనా చేయలని అనుకుని తిరిగి వచ్చి ముందుగా ఈ పాటతో మొదలు పెట్టాడు. పాట విన్న వెంటనే నేను ఈ పాటని మన రాష్ట్రానికి, ఆడవారికి డెడికేట్ చేయాలి అనుకున్నాం. ఈ పాట పూర్తిగా అన్ని చానల్స్, ఆడియో కంపెనీలకు ఉచితం. ఈ పాటలో నటించేందుకు ముంబై నుండి వచ్చినందుకు హీరోయిన్ కామ్నాకి ధన్యవాదాలు. నా సోదరి సమానురాలు సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అని అన్నారు.

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఒక అద్భుతమైన ఆలోచనతో సమాజంలో జరిగే దురభిప్రాయంతో ఉన్న ఈ పని చేయకూడదు అనే ఉద్దేశంతో వచ్చిన అందరికీ కృతజ్ఞతలు. రమణ రెడ్డి, ఆలీ, చిన్న వయస్సులో పెద్ద బాధ్యత కలిగిన కామ్నా లకు కృతజ్ఞతలు. కామంతో కళ్ళు మూసుకునిపోయి మృగంలా ప్రవర్తించే వారిలో మార్పు రావాలి. కులం, మతం, వృత్తితో సంబంధం లేకుండా అత్యాచారాలు జరుగుతున్నాయి. స్నేహితుడు అని నమ్మి వచ్చిన వారిని, వయస్సుతో సంబంధం లేకుండా అలాంటి అత్యాచారాలు చేస్తున్నారు. ఇప్పటికే దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తరుపున ప్రయత్నం చేస్తున్న సమయంలో ఈ పాట ఒక మంచి తొలి అడుగులా కనిపిస్తుంది. ఈ పాట అందరిలో మార్పును తీసుకొస్తుంది అని కోరుకుంటున్నాను. ప్రజల అందరికీ ఈ పాట వెళ్లే విధంగా సహాయపడింది. అలాగే చివరిగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. అని అన్నారు.

నిను నన్ను కన్న ఆడదిరా దర్శకుడు, నిర్మాత రమణారెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడికి వచ్చిన మంత్రి సీతక్క, ఆలీ, నటి కామ్నా, మీడియా వారికి పేరుపేరునా నమస్కారం. ఈ పాట సమాజానికి మంచి చేసే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్కే న్యూస్ అధినేత బొల్లా రామకృష్ణ, నటుడు శ్రీనివాస్, నటి మంజుల లతో పాటు శ్రీమతి జుబేదా ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# డాకు మహారాజ్ అద్భుతం : కథానాయిక ప్రగ్యా జైస్వాల్



వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరును పెంచింది చిత్ర బృందం. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక ప్రగ్యా జైస్వాల్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మీ సినీ ప్రయాణం ఎలా సాగుతోంది?**

**ప్రగ్యా జైస్వాల్:** 2015 లో తెలుగులోనా సినీ ప్రయాణం మొదలైంది. ఈ ప్రయాణంలో ఎందరో ప్రముఖ నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి పని చేసి, సినిమా గురించి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. పలు మంచి సినిమాల్లో భాగమయ్యాను. మరిన్ని మంచి సినిమాలతో అలరించడానికి ప్రయత్నిస్తున్నాను.

**బాలకృష్ణ తో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?**

**ప్రగ్యా జైస్వాల్:** బాలకృష్ణ తో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమా చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. అఖండ నా సినీ కెరీర్ ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు డాకు మహారాజ్ లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని, ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.

**డాకు మహారాజ్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

**ప్రగ్యా జైస్వాల్:** ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామరస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్రను బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్ గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

**దర్శకుడు బాబీ గురించి?**

**ప్రగ్యా జైస్వాల్:** బాబీ గారు అద్భుతమైన దర్శకుడు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం ఇంత కాలానికి వచ్చింది. సెట్స్ లో చాలా కూల్ గా ఉంటారు. నటీనటులను ఒత్తిడికి గురి చేయకుండా, వారి పనిని తేలిక చేసి, మంచి నటనను రాబట్టుకుంటారు. బాబీకథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని సినిమాలో చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

**బాలకృష్ణ గురించి?**

**ప్రగ్యా జైస్వాల్:** బాలకృష్ణ గారికి సినీ పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నప్పటికీ, ఇంకా కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. తనలో తాను స్ఫూర్తి నింపుకోవడమే కాకుండా, ఇతరులలోనూ ఆ స్ఫూర్తి నింపుతూ ఉంటారు. సెట్స్ లో బాలకృష్ణ అందరితో ఎంతో సరదాగా ఉంటారు. సినిమాకి సంబంధించిన ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఒక్కసారి కెమెరా ముందుకు వచ్చారంటే, నటుడిగా దర్శకుడికి ఏం కావాలంటే అది నూటికి నూరు శాతం ఇస్తారు.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?**

**ప్రగ్యా జైస్వాల్:** తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉంది. నాగవంశీ గొప్ప నిర్మాత. దర్శకులను, టీంని ఎంతో నమ్ముతారు. అందరిని స్వేచ్ఛగా పని చేసుకోనిస్తారు. వంశీ ఎప్పుడూ మంచి సినిమాలను అందించడానికి తపిస్తూ ఉంటారు.

**తమన్ సంగీతం గురించి?**

**ప్రగ్యా జైస్వాల్:** గొప్ప సంగీత దర్శకులలో తమన్ ఒకరు. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో ఆయన సంగీతం మరింత గొప్పగా ఉంటుంది. 'డాకు మహారాజ్' చిత్రానికి అద్భుతమైన సంగీతం అందించారు. నాకు ది రేజ్ ఆఫ్ డాకు సాంగ్ ఎంతగానో నచ్చింది. దబిడి దిబిడి, చిన్న సాంగ్స్ కూడా బాగున్నాయి. పాటలతో పాటు ఈ చిత్ర నేపథ్య సంగీతం కూడా బాగుంటుంది.

**మీ పుట్టినరోజు ననే.. డాకు మహారాజ్ విడుదలవుతుండటం ఎలా ఉంది?**

**ప్రగ్యా జైస్వాల్:** పుట్టినరోజు ప్రతి ఏడాది వస్తుంది. కానీ బాలకృష్ణ సినిమా అనేది ఒక సెలబ్రేషన్ లాంటిది. ఆయనతో కలిసి నేను నటించిన సినిమా నా బర్త్ డేకి విడుదల కావడం నా అదృష్టం. ఇది నా పుట్టినరోజుకి ఒక పెద్ద బహుమతిగా భావిస్తున్నాను. అలాగే నేను నటించిన సినిమా సంక్రాంతి లాంటి పెద్ద పండుగకు విడుదలవుతుండటం కూడా ఎంతో సంతోషంగా ఉంది. మా డాకు మహారాజ్ తోపాటు ఈ సంక్రాంతికి విడుదలవుతున్న గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

**మీ డ్రీం రోల్ ఏంటి? ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

**ప్రగ్యా జైస్వాల్:** ఎస్.ఎస్. రాజమౌళి, సంజయ్ లీలా భన్సాలీ లాంటి దర్శకులు తీసే భారీ సినిమాలలో శక్తివంతమైన పాత్రలు పోషించాలని ఉంది. అలాగే ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేయాలని ఉంది.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com